ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





సీటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న దామోదర రాజనర్సింహ


కవిత వెంట నడిచేదెవరు!?

బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌తో అయోమయంలో గులాబీ, జాగృతి కేడర్

- ఇన్నాళ్లు కలిసి పని చేసిన గులాబీ, జాగృతి శ్రేణులు
- బీఆర్ఎస్‌లో కొనసాగడమా..? కవిత వెంట వెళ్లడమా..?
- సందిగ్ధంలో కొట్టుమిట్టాడు తున్న నాయకులు, శ్రేణులు
- జాగృతిలో కీలక నేతగా ఉన్న దాస్యం విజయ్‌భాస్కర్ బీఆర్ఎస్ వైపే..
- ఇప్పటికే సింగరేణి టీజీబీకేఎస్ నుంచి కవితకు చెక్
- ముఖ్య నేతలతో కవితకు సత్సంబంధాలు అంతంత మాత్రమే
- తాజా పరిణామాలపై ఓరుగల్లు గులాబీ శ్రేణుల్లో ఉత్కంఠ



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ ఎపిసోడ్... ఉమ్మడి జిల్లాలో ఉత్కంఠ రాజకీయాలకు తెరతీసింది. ఊహించినట్టుగానే బీఆర్ఎస్ అధిష్ఠానం కవితను పార్టీ నుంచి గెంటేయడంతో అటు బీఆర్ఎస్, ఇటు జాగృతి శ్రేణులు అయోమయంలో పడిపోయాయి. తాజా పరిణామాలతో గులాబీ కండువాతో పాటు జాగృతి కండువా కప్పుకుని పని చేసిన నేతలు.. ఎటుపోవాలో తేల్చుకోలేని సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. బీఆర్ఎస్‌లో కొనసాగటమా..? జాగృతి వెంట నడవటమా..? అనేది ఉత్కంఠగా మారింది. మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ సోదరుడు విజయభాస్కర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాగృతి కీలక నేతగా ఉన్నారు. కవితకు సన్నిహితుడిగా పేరు పొందారు. తాజా పరిణామాల్లో ఆయన గులాబీ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా సమాచారం. విభజిత జిల్లాల్లోని కవిత అనుచర నేతల స్టాండ్ ఏమిటనేది ఇంకా తేలాల్సివుంది. బీఆర్ఎస్‌లోని కీలక నేతలు, అసంతృప్తనేతలు కవిత వెంట నడుస్తారా? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది.



■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితపై పార్టీ అధిష్ఠానం వేటు వేయడం కలకలం రేపుతోంది. పార్టీ వ్యతిరేక కలాపాలకు పాల్పడుతుండటంతో కవితను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లుగా బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించింది. దీంతో ఉమ్మడి వరంగల్ గులాబీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ జాగృతి పేరుతో కవిత బీఆర్ఎస్‌తో కలిసి పని చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ జాగృతికి బలమైన కేడర్ ఉండేవారు. మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సోదరుడు దాస్యం విజయ్‌భాస్కర్‌తో పాటు అనేక మంది కీలక నేతలు తెలంగాణ జాగృతి కార్యక్రమాలు చేపట్టారు. ఏటా ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించటంతో మహిళలకు బాగా చేరువైంది. విద్యార్థులను కలుపుకుని తెలంగాణ ఉద్యమంలో జాగృతి కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ సమస్యలపైన జాగృతి కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. కొన్నేళ్లుగా బీఆర్ఎస్‌తో కలిసి జాగృతి కార్యకర్తలు అనేక ఉద్యమాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. అయితే చాలామంది కార్యకర్తలు, నాయకులు జాగృతి కార్యక్రమాల్లో పాల్గొంటూనే బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కవితను పార్టీ నుంచి బహిష్కరించటంతో పార్టీ, జాగృతిలో పని చేస్తున్న కేడర్ సందిగ్ధంలో పడిపోయింది. కవిత కొత్తగా పార్టీని ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో కవితతో పాటు కొత్త పార్టీలోకి వెళ్లాలా? లేక ఉద్యమం నుంచి కొనసాగుతున్న బీఆర్ఎస్‌లోనే ఉండిపోవాలా? అనే అయోమయం నెలకొంది.

కవిత వెంట నడిచేదెవరు..?

పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ కవితకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్దతుగా నిలిచే బలమైన నాయకులు (మిగతా 7లో..)

ఆరు నెలల్లో... మెడికల్ కాలేజీ నిర్మాణం

- సెంట్రల్ మెడికల్ స్టోర్ మంజూరుకు సన్నాహాలు
- సీజనల్ వ్యాధులతో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఆస్పత్రిలో మరో 70 పడకలు పెంచేందుకు కృషి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- జిల్లా ఆస్పత్రిలో సీటీ స్కాన్ సేవల్ని ప్రారంభించిన మంత్రి
- మిషన్ పనితీరును తెలుసుకున్న రాజనర్సింహ
- వైద్యులు, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, వైద్యాధికారులతో సమీక్ష

జనగామ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాబోయే ఆరు నెలల్లోగా జనగామ మెడికల్ కాలేజీ, హాస్టల్ బిల్డింగుల నిర్మాణాలను పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జనగామ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జిల్లా ఆస్పత్రి)లో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ మిషన్‌ను మంగళ వారం ప్రారంభించి, సేవలను అందుబాటులోకి తెచ్చారు. మిషన్ పనితీరును అడిగి తెలుసుకు న్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచిం చారు. అనంతరం జిల్లా ఆస్పత్రి వైద్యులు, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, జిల్లా వైద్యాధికారు లతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వైద్యశాఖ కార్యక్రమాల అమలు, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీల పనితీరును అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వైద్యశాఖ పరంగా చేయాల్సిన పనులను ఆయన నోట్ చేసుకున్నారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. జనగామ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ప్రస్తుతం 50శాతం పూర్తయ్యాయని, రాబోయే ఆరు నెలల్లోగా పూర్తి చేస్తామని తెలి పారు. త్వరలో ఎంబీబీఎస్ మరో బ్యాచ్ రానుం దని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల తో అప్రమత్తంగా ఉండాలని వైద్యులను ఆదే శించారు. మెడికల్ కాలేజీలో అధ్యాపకుల పో స్టుల భర్తీ, జిల్లా ఆస్పత్రిలో ఎమర్జె న్సీ సేవలకు సంబంధించిన సమ స్యలను పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఆస్పత్రిలో మూడో అంతస్థు నిర్మాణం చేసి మరో 70పడకలను పెంచాలని భావిస్తున్నామన్నారు. అలాగే జనగామకు సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌ను మంజూరు చేసి శాశ్వత భవన నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలె క్టర్ పింకేశ్‌కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొ మ్మూరి ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి పాల్గొన్నారు.

మంత్రికి కలెక్టరేట్‌లో స్వాగతం

జనగామ వచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహకు జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం చెప్పారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో కాసేపు అధికారులతో మంత్రి ముచ్చటించారు.



ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి ఆరా తీస్తున్న మంత్రి

కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం..

- బీసీల రిజర్వేషన్‌పై సీఎం నాటకాలు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల ధర్నాలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

దేవరుప్పుల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాధించిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకునే ప్రసక్తే లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో జనగామ-సూర్యాపేట రహదారి ప్రధాన చౌరస్తా వద్ద నల్ల కండువాలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాటకాలు ఆడుతోందన్నారు. కేసీఆర్‌ను జైల్లో వేసే దమ్ము రేవంత్‌రెడ్డికి లేదన్నారు. సీఎం రైతులకు ఎరువుల బస్తాలు అందించరు కానీ రాహుల్ గాంధీకి మాత్రం డబ్బుల సంచులు మాత్రం అందిస్తారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బస్వ మల్లేశ్, ధరావత్ గాంధీ నాయక్, కత్తుల విజయ్ కుమార్, రాంసింగ్, చింత రవి, గడ్డం రాజు, నవీన్ నాయక్, ఏల సోమ సుందర్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ముట్టుకుంటే అగ్నిగుండమే!

- కుట్రలకు బలి కావడానికి రాష్ట్రం తెచ్చుకోలేదు
- మోదీ, చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పేరుతో కేసులు పెట్టి భయపెట్టాలని కాంగ్రెస్ చూస్తోందని, కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని మంగళవారం ఏర్పాటు చేసిన (మిగతా 8లో..)





రోడ్‌షోగా వస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ కుట్రలకు కవిత బలి

కాంగ్రెస్ పార్టీ పన్నిన కుట్రలకు ఎమ్మెల్సీ కవిత బలి అయ్యారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీని గాయపరిచేవిగా ఉన్నాయని అన్నారు. కేసీఆర్ సమయం చూసి నిర్ణయం తీసుకుంటారని, అందువల్లే మారేందుకు కవితకు కొంత సమయం ఇచ్చారని పేర్కొన్నారు. కవితపై చర్యలు తీసుకోవాలంటూ పార్టీ కార్యకర్తల నుంచి కూడా డిమాండ్లు వచ్చాయన్నారు. కేసీఆర్ తన కూతురు అయినప్పటికీ 60లక్షల మంది పార్టీ కార్యకర్తల మనోభావాలకే గౌరవమిచ్చారన్నారు. కవిత వ్యాఖ్యలు, కాంగ్రెస్ కుట్రలకు పార్టీ బలి కావొద్దనే ఉద్దేశంతోనే బహిష్కరణ నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారన్నారు. కవితపై చర్యల ద్వారా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసీఆర్ తేల్చారన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. సుమ మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య, జిల్లా కమిటీ సభ్యులు బైరపాక జగన్, కుందేళ్ల స్నేహ, కడారి మానస, సొహైల్, శశికాంత్, అరవింద్, ఆర్మన్, మనీషా, గీత, నాగశ్రీ పాల్గొన్నారు.

పోలీసులను చూసి.. గంజాయిని దాచి..



వివరాలు వెల్లడిస్తున్న సీపీ సన్‌ప్రీత్‌సింగ్

- అడవిలో 763 కిలోల ఎండు గంజాయి నిల్వ
- వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు
- డ్రగ్ కంట్రోల్ టీమ్, ఖానాపురం పోలీసుల ఆపరేషన్
- స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 3.81 కోట్లు
- ఏపీ, ఒడిస్సా, సూర్యాపేటకు చెందిన నలుగురు స్మగ్లర్ల అరెస్టు

7లో

WANTED
పరకాల పట్టణంలోని
చైతన్య మోడల్ హై స్కూల్‌లో
పని చేయుటకు అనుభవం
కలిగిన డ్రైవర్లు, క్లీనర్లు కావలెను.
Cont : 7337069698



అవే తిప్పలు!

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న సీఐ వేణు

యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. మంగళవారం కూడా జిల్లా వ్యాప్తంగా కేంద్రాల వద్ద రైతులు ఉదయం నుంచి పడిగాపులు కాశారు. వచ్చిన బస్తాలు తక్కువ.. రైతులు ఎక్కువ ఉండడంతో యూరియా దొరకనివారు ఉసూరుమంటూ వెనుదిరిగారు. జఫర్‌గడ్ సొసైటీ వద్ద యూరియా కోసం వచ్చిన గిరిజన మహిళా రైతు సొమ్మసిల్లి పడిపోయింది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో రైతులు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. సోమవారం టోకెన్లు ఇవ్వగా మంగళవారం వెళ్తే.. రోజంతా కేంద్రం తెరుచుకోకపోవడంతో బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంటిముఖం పట్టారు. వివరాలు : 8లో



జఫర్‌గడ్‌లో సొమ్మసిల్లి పడిపోయిన గిరిజన మహిళా రైతు

డిజిటల్ విద్య అవసరం

విద్యార్థి దశ నుంచే టెక్నాలజీని అర్థం చేసుకోవాలి: కలెక్టర్

జనగామ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసనలో డిజిటల్ విద్య అవసరమని, డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే 6 నుంచి 9 తరగతి చదివే విద్యార్థులకు డిజిటల్ అక్షరస్యత బోధనను ప్రారంభించిన నేపథ్యంలో మాథ్స్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు మంగళవారం సీజేఐటీ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే డిజిటల్ టెక్నాలజీలను అర్థం చేసుకొని వాటిని ఉపయోగించి సమాచారాన్ని కనుగొనడంతోపాటు, విశ్లేషించడం. సృష్టించడం ఇతరులతో పంచుకోవడం వంటి పనులు చేయగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా అప్‌డేట్ అవ్వాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాల ప్రాముఖ్యతను తరగతి గదిలో డిజిటల్ అక్షరాస్యతను బోధించే ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నెట్ వర్కింగ్, కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ బిహేవియర్, వివిధ అంశాలపై పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త, ఏఎంవో శ్రీనివాస్, డీఎస్‌వో ఉపేందర్, డీఆర్‌పీలు శ్రీకాంత్, కృష్ణవేణి, కృష్ణయ్య, మాధవరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా





వనదేవతలను దర్శించుకుంటున్న బక్కి వెంకటయ్య

వనదేవతలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూజలు

తాడ్వాయి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతోపాటు సభ్యులు కుసరం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, శంకర్, రేణికుంట్ల ప్రవీణ్ మంగళవారం దర్శించుకున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మేడారాన్ని సందర్శించారు. అమ్మవార్ల గద్దల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూలు, పండ్లు, పసుపు కుంకుమ, చీరె, సారె, కొబ్బరికాయలు, ఎత్తు బంగారం సమర్పించారు. పూజారుల నుంచి తల్లుల ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం గద్దెల ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు వెంకటయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ సదస్సుకు కుమారస్వామికి ఆహ్వానం



జనగామ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ సంస్థ నిర్వహిస్తున్న తెలుగు జాతీయ సదస్సుకు జనగామ జిల్లాకు చెందిన కోడం కుమారస్వామికి మంగళవారం ఆహ్వానం అందింది. తెలుగు సాహితీమూర్తులు కాళోజీ నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్య, సి.నారాయణరెడ్డి శత జయంతిని పురస్కరించుకొని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈనెల 10న 'తెలుగు సాహితీమూర్తుల సమాలోచన' సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 'కాళోజీ నారాయణరావు కవిత్వం -మానవతావాద దృక్పథం' అంశంపై కుమారస్వామి పత్ర సమర్పణ చేసి ప్రసంగించనున్నారు. కుమారస్వామి ప్రస్తుతం వరంగల్‌లోని ఎల్‌బీ విద్యా కళాశాలలో తెలుగు విభాగంలో సీనియర్ అధ్యాపకులుగా పని చేస్తున్నారు. మరోవైపు కవిత్వం, సాహితీ సృజన, కళారంగాల్లో తనవంతుగా సేవలందిస్తున్నారు.

జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు గోల్డ్‌మెడల్



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వరంగల్‌లోని మామునూరులో తెలంగాణ ఎయిర్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ట్యాగ్ ఆఫ్ వార్ క్రీడల్లో భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 12మంది ఎన్‌సీసీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటిస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు విజయపాల్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి జి.రాజయ్య తెలిపారు. ఈమేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, కళ్యాణి, అనిల్‌కుమార్, కుమారస్వామి, శ్రీకళ, ప్రవీణ్, రాజు, విజయభాస్కర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

Wanted Real Estate Health Beautician Jobs For Sale

WANTED

★ బెల్లం చాయ్ షాపు (NIT) నందు పని చేయుటకు వర్కర్ కావలెను. ఉదయం 5 గం॥ నుండి సాయంత్రం 7:30 గం॥ వరకు జీతం: 10,000–12000. సం॥ప్ర॥ 9700871260

AJW-243123

HOUSE FOR SALE

★ HNK Opp : KUC Police Station, రుద్రమదేవి కాలని, రోడ్ నెం.8, భీమారం 3/2 BHK Ready to Move, మూడు ఇండిపెండెంట్ ఇండ్లు, 160 Sqy, Rs.68 Lakhs కి అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 9118706786, 8074260608.

AJW-243067

WANTED

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000/, 14,000. సం॥ప్ర॥ 9666336163

AJW-243415

FLATS FOR SALE

★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్ SPR స్కూల్‌కు దగ్గరలో Stilt plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంటులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 7660008666, 8309035091

AJW-27936

WANTED

★ లేడీస్ హాస్టల్‌లో వంట చేయడానికి వంట మాస్టర్ కావలెను. బిర్యాని వచ్చి ఉండాలి. హాస్టల్‌లో ఉండాలి మరియు మహిళ వర్కర్స్ కావలెను. వసతి భోజనం ఉచితం. అడ్రస్ : మమునూరు దగ్గరలో బొల్లికుంట. సం॥ప్ర॥ 9989323727

AJW-237492

TO - LET

★ కొత్తగా నిర్మించిన DNL రెసిడెన్షియల్ 3rd Floor లో 2BHK అద్దెకు ఇవ్వబడును. Govt Employeesకు ప్రాధాన్యత, కారు పార్కింగ్ సౌకర్యం కలదు. దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, వరంగల్ సంప్ర సెల్ : 94407 21207

AJK-238646

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా వమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడిఎటి

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9949638376
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9949638376

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ములుగు కలెక్టర్ దివాకర



టేకులగూడెంలో గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

వాజేడు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ములుగు కలెక్టర్ దివాకర అన్నారు. ఇల్లు రానివారు అధైర్యపడొద్దన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని టేకులగూడెంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ దశలో బిల్లులు వస్తున్నాయా? ఇంత వరకు ఎంత బిల్లులు అకౌంట్‌లో జమ అయ్యాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. టేకులగుడెంలో ప్రస్తుతం నిర్మాణ దశలో 106 ఇళ్లు ఉండగా, మరో 17 మందికి మంజూరు కాలేదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ తక్షణమే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు.

అనంతరం చంద్రుపట్ల ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్మికులు కట్టెల పొయ్యి మీద వంట చేస్తుండటంతో గ్యాస్ స్టౌవ్ మీదనే వంట చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేసిన వంట సామగ్రి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.

పేరూరు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ వైద్యాధికారి రాహీల్, సిబ్బందితో సమావేశమయ్యారు. ఆస్పత్రి పరిధిలో గ్రామాల వివరాలు, జ్వరాల సర్వే వివరాలను అడగటంతో సిబ్బంది సమాధానాలు చెప్పేందుకు ఇబ్బంది పడగా వారిపై అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు బాగాలేదని, పద్ధతి మార్చుకోవాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ప్రతి రోజూ సర్వే నిర్వహించి జ్వర బాధితులను గుర్తించి వైద్యశాలకు తరలించాలన్నారు. వైద్యాధికారి ఒక్కరే ఉంటున్నారని తెలుసుకున్న కలెక్టర్ మరో వైద్యుడిని నియమించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

కిరాయి చెల్లించరు.. ఖాళీ చేయరు

● 32 నెలలుగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అద్దె బకాయి

● కార్యాలయం ఎదుట ఇంటి యజమాని ఆందోళన



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన ఇంటి యజమాని కుటుంబ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తన ఇంటిలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు సంబంధించిన కిరాయి చెల్లించి, ఇంటిని ఖాళీ చేయాలని కోరుతూ ఇంటి యజమాని కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ క్రమంలో అధికారులు, ఇంటి యజమానికి వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై వినయ్‌కుమార్ అక్కడికి వచ్చి గొడవ సద్దుమణిగేలా వారితో మాట్లాడారు. సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఇంటి జయమాని శీలం శ్యామ్-మౌనిక దంపతులు మాట్లాడుతూ తమ ఇంటిని ఆగస్టు 2022లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్వహణకు నెలకు రూ 18,699 కిరాయి చెల్లించేలా రెండేళ్ల ఒప్పందంతో రెంట్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. 2024 ఆగస్టుతో ఒప్పందం ముగిసిందన్నారు. ఒప్పందం ముగిసి ఏడాది అయినా కిరాయి ఇప్పటివరకు చెల్లించలేదని వాపోయారు. మూడేళ్ల కాలానికి సంబంధించిన 36నెలల కిరాయిలో కేవలం తనకు నాలుగు నెలల రెంట్ మాత్రమే చెల్లించారని, మిగితా 32నెలల రెంట్ ఇవ్వాలన్నారు. చేసేది ఏమీలేక సోమవారం సాయంత్రం కార్యాలయానికి తాళం వేసి వెళ్లగా మంగళవారం ఉదయం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది తాళం పగులగొట్టి కార్యాలయంలో చొరబడ్డారని ఆరోపించారు. తాళం ఎందుకు పగలగొట్టారని అడిగితే కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని వాపోయారు.

బాండ్ మొక్కజొన్న డీలర్లతో అధికారుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ అవినాష్ వర్మ

వెంకటాపురం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం బాండ్ మొక్కజొన్న డీలర్లతో ఏటూరునాగారం ఏడీఏ అవినాష్‌వర్మ సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేస్తే ఇబ్బందులు తప్పవన్నారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తపై పలు సూచనలు చేశారు. విత్తనోత్పత్తి చేయదలచిన రైతులు తప్పకుండా ఆర్గనైజర్ కంపెనీ డీలర్ల వద్ద నుంచి అగ్రిమెంట్ తీసుకోవాలన్నారు. రైతులు, డీలర్లు పాటించాల్సిన విషయాలు, దిగుబడిలో వచ్చే వ్యత్యాసం, పరిహారం చెల్లింపు వివరాలను అగ్రిమెంట్‌లో పొందుపరచాలని సూచించారు. రైతులు, ఆర్గనైజర్ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఇన్‌పుట్‌ను రైతులకు అందించాలన్నారు. నగదు పెట్టుబడి సహాయాన్ని ఇద్దరి అంగీకారంతోనే ఆన్‌లైన్ ద్వారా చెల్లింపు జరగాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నవీన్, ఏఈవోలు శ్యాంకుమార్, ప్రియాంక, కంపెనీ డీలర్లు గుడవర్తి నర్సింహమూర్తి, మన్నెం సునీల్‌బాబు, పాల్గొన్నారు.

ఆర్డర్లు లేకుండానే డిప్యూటేషన్లు?

● డీఈవో కార్యాలయంలో ఉపాధ్యాయుల తిష్ట

● అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం

జనగామ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా విద్యాశాఖలో డిప్యూటేషన్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఉత్తర్వులు లేకుండానే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిప్యూటేషన్ పేరుతో చలామణి అవుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తమకు అధికారుల నుంచి వచ్చిన ఆర్డర్లు ఉన్నాయంటూ డిప్యూటేషన్‌పై డీఈవో కార్యాలయంలోనే తిష్ట వేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. పాఠశాలల్లో విధులకు హాజరవకుండా డీఈవో కార్యాలయంలోనే ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అధికారులను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్న ప్రచారం ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. డిప్యూటేషన్లపై పనిచేస్తున్నామన్న కారణంతో పాఠశాలలకు హాజరు కాకపోవడంతో విద్యార్థులకు సైతం అన్యాయం జరుగుతోంది. జిల్లా విద్యాశాఖాధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఐఏఎస్ అధికారి పింకేశ్‌కుమార్‌కు ప్రభుత్వం ఇటీవల బాధ్యతలు అప్పగించింది. ఈ విషయంలో అదనపు కలెక్టర్‌ను కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతుందని ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంపై లోతైన విచారణ జరిపి ఆర్డర్లు లేకుండా ఎంతమంది పని చేస్తున్నారన్న వివరాలను వెలికి తీయాలని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యక్తమవుతోంది.

మహిళ దారుణహత్య



వెంకటమ్మ (ఫైల్)

మరిపెడ రూరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ దారుణ హత్యకు గురైన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెంలో మంగళవారం జరిగింది. మరిపెడ ఎస్సై బొలగాని సతీష్‌గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పురుషోత్తమాయగూడెం నుంచి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లికి వెళ్లే మార్గంలో ఓ మహిళ విగతజీవిగా పడి ఉండడాన్ని చూసి గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించి విచారణ చేయగా ఉల్లేపల్లికి చెందిన బంటు వెంకటమ్మ(55)అని తేలిందన్నారు. కాగా వెంకటమ్మ వ్యవసాయ కూలీలకు మేస్త్రీగా పని చేసేదన్నారు. సోమవారం పనుల నిమిత్తం గుర్తుతెలియని వ్యక్తితో బైక్‌పై మరిపెడ మండల కేంద్రానికి వచ్చిందన్నారు. అయితే తిరిగి ఉల్లేపల్లికి రాలేదు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్త లింగన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇంకుడుగుంతలో పడి వ్యక్తి మృతి



శంకర్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు ఇంకుడుగుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మహబూబాబాద్ మండలం కేవులా తండలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కేవులా తండాకు చెందిన అజ్మీర శంకర్ (40) సోమవారం రాత్రి తండాలోని ప్రధాన కూడలిలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ఇంకుడుగుంలో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య బుల్లీ, కుమారుడు సతీష్, కూతురు శ్రీలత ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీపిక రెడ్డి తెలిపారు.

రాజకీయ కుట్రలో భాగంగానే..

● కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత

● ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

బయ్యారం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సీబీఐకి అప్పగించడం వెనుక రాజకీయ కుట్ర దాగివుందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బయ్యారం బస్టాండ్ సెంటర్‌లోని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ బిందుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ ఏడాదిన్నర పాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ తయారు చేసిన నివేదిక మొత్తం చెత్తతో సమానమన్నారు. కేవలం మాజీ సీఎం, బీఆర్‌ఎస్‌ను బదనాం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పీసీ ఘోష్‌తో కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాజకీయ కక్షసాధింపు చర్యలకు స్వస్తి పలికి ప్రజాసమస్యలపై దృష్టి సారించాలని హితవుపలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గణేష్, శ్రీకాంత్, సత్యనారాయణ, ఐలయ్య, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, శివాజీ, శోభన్, ఉదయ్, లెనిన్, వీరభద్రం పాల్గొన్నారు.



వెంకటాపురంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

వెంకటాపురం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, మాజీ సీఎం కేసీఆర్‌పై సీబీఐ విచారణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించడం కాంగ్రెస్‌పార్టీ రాజకీయకుట్రలో భాగమేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్ర రాష్ట్రానికి నీళ్ల తరలించడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్, హరీష్‌రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, అందుకు కాంగ్రెస్‌పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డర్రా దామోదర్, గడ్డం వివేక్, చిడెం రవికుమార్, పూనెం శ్రీదేవి, కొండపర్తి శివకృష్ణ, తుమ్మ రామకృష్ణ, పూజారి ఆదిలక్ష్మి, కొప్పుల వినోద్, వేల్పూరి లక్ష్మీనారాయణ, జెజ్జరి నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం దంపతుల అన్నదానం

మరిపెడ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కేంద్రంలోని ఆర్‌ఎస్ ప్లాజా వినాయక భక్తమండలి ఏర్పాటు చేసిన గణేశ్ మండపం దగ్గర అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన ఎస్కే మదార్-నజీమా ముస్లిం దంపతులు భక్తులకు మంగళవారం అన్నదానం చేశారు. వారికి తోడుగా పట్టణానికి చెందిన పొదిల నాగరాజు-అన్నపూర్ణ దంపతులు ఆసరాగా నిలిచారు. వినాయకుడికి ముస్లిం దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.



ఆర్‌ఎస్ ప్లాజా వద్ద అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

సేఫ్టీ పోటీల్లో తాడిచర్ల ఓసీకి అవార్డు



అవార్డును అందుకుంటున్న తాడిచర్ల మైన్ అధికారులు

మల్హర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 55వ సేఫ్టీ పోటీల్లో భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు (ఓసీపీ) నెగ్గింది. ప్రతిష్టాత్మక బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీసెస్ ఇన్ ఓపెన్ కాస్ట్ మైన్స్ అవార్డును కైవసం చేసుకుంది. మంచిర్యాలలో ఈ అవార్డును డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్, సింగరేణి చైర్మెన్ బలరాంనాయక్ చేతుల మీదగా మైన్ ఏజెంట్ జీవకుమార్, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్‌బాబు అందుకున్నారు. దీనిపై ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ మూర్తి, జెన్‌కో జీఎం మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

ఏచూరి స్ఫూర్తితో ఉద్యమించాలి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి



వర్ధంతి సభలో నినదిస్తున్న నాయకులు

గోవిందరావుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీతారాం ఏచూరి మరణం భారతదేశ ప్రజలకు తీరనిలోటని, ఆయన స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలకేంద్రంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిసభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఆయనతోపాటు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి మార్క్సిజాన్ని అవపోసన పట్టిన మహా మేధావి అని కొనియాడారు. యూపీఏ గవర్నమెంట్‌లో దేశ ప్రజల సంక్షేమం కోసం ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీహక్కుల చట్టం రూపకల్పనలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు పదును పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, తీగల ఆగిరెడ్డి, మండల నాయకులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, పురుషోత్తంరెడ్డి, వల్లపు రాజు, శ్రీను, ధర్మారెడ్డి, అశోక్, నర్సయ్య, ఐలయ్య, బ్రహ్మచారి, రమేష్, కవిత, సువర్ణ, రాజేశ్వరి, సమ్మక్క, సరళ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7555	5300
మక్కలు	1700	1521
కందులు	5929	3022
పెసళ్లు	5622	3022
పల్లికాయ (సూక)	6610	3500
పల్లికాయ (పచ్చిది)	4480	2400
పసుపు (కాడి)	10889	7889
పసుపు (గోల)	10669	8996
తేజ మిర్చి	12500	9500
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	-	-
వండర్‌హాట్ ఏసీ	12000	12000
యూఎస్341ఏసీ	15000	9000
దీపిక	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం



బాధ్యత లేకుండా బంధాల్లోకి..

- జీవితంలో స్థిరపడకముందే యువత పెళ్లి బాట
- ప్రేమ విఫలమయ్యాక బలవన్మరణాలు
- కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్న వైనం
- ప్రేమ పెళ్లిళ్లు ఎక్కువయ్యాయంటున్న పోలీసులు

వరంగల్ క్రైం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జీవితంలో స్థిరపడకముందే యువత ప్రేమ పేరుతో ఒక్కటవుతున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా పెళ్లి చేసుకుంటున్నారు. కొద్ది రోజులకు విభేదాలు వచ్చాక కన్నవారికి ముఖం చూపించలేక ఆత్మహత్య చేసుకుని తల్లితండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారు. పిల్లలను ప్రయోజకులను చేయాలని రాత్రింబవళ్లు తల్లిదండ్రులు కష్టపడుతూ ఎంత ఖర్చయినా లెక్క చేయకుండా పేరున్న విద్యాసంస్థలో చదివిస్తున్నా.. అప్పు తెచ్చి మరీ ఖరీదైన సెల్‌ఫోన్‌లు, దుస్తులు, మోటర్ సైకిళ్లు కొనిస్తున్నా.. కన్నవారి కష్టం వారికి తెలియడం లేదు. కన్నవారి కలలను మధ్యలోనే చెరిపేసి చదువు పూర్తి కాకముందే ప్రేమ పేరుతో రహస్యంగా పెళ్లిచేసుకుంటున్నారు. అయినా బిడ్డల భవిష్యత్ ఆగం కాకుండా ఉండేందుకు కన్నవారు పడరాని పాట్లుపడుతూ ఠాణాల చుట్టూ నిందితుల్లాగా తిరుగుతున్నారు. మేజర్లు కావడంతో వారి జీవితాలపై నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ వారికుందని పోలీసుల సైతం కౌన్సెలింగ్ చేసి వదిలిపెట్టడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు.

ప్రతీరోజు ఫిర్యాదు..

ప్రతీరోజు ఏదో ఒక పోలీస్‌స్టేషన్‌లో ప్రేమ పెళ్లిళ్లు, లేదా ఒక్కటైన తర్వాత మనస్పర్ధలతో విడిపోయి పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడం పరిపాటిగా మారింది. తల్లిదండ్రులకు తెలియకుండా జీవితంపై ఎలాంటి అవగాహన ఏర్పడకుండానే రహస్యంగా వివాహం చేసుకొని రక్షణ కల్పించండంటూ పోలీసులను ఆశ్రయించేవారు కొందరైతే.. విడిపోయి పరస్పరం ఫిర్యాదు చేసుకొనేవారు మరి కొందరు ఉంటున్నారు. అందరూ ఒకేలా ఉండకపోయినా ఫిర్యాదుల్లో అధిక శాతం తెలిసీతెలియని వయసులో పెళ్లి చేసుకోవడం.. కొద్ది రోజులకు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడం సాధారణమైపోయింది. కొన్ని కొన్ని సందర్భాల్లో ఆర్థిక పరిస్థితి బాగా లేక, తమ పిల్లలను పోషించలేక, తల్లిదండ్రులకు ముఖం చూపించలేక తనువు చాలిస్తున్నారు.

ఉదాహరణకు కొన్ని...

- ఉన్నత చదువు చదవి ఇంగ్లీష్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న ఓ యువతి ప్రేమ వివాహం చేసుకుంది. ఇంతలో యువతి సామాజిక వర్గం తనకు ఇష్టం లేదని యువకుడి తల్లి చెప్పడంతో యువతిని యువకుడు వదిలిపెట్టాడు. దీనిపై సెంట్రల్ జోన్‌లోని ఓ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.
- బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతీయువకులు డిగ్రీ మధ్యలోనే ఇష్టపడి పెళ్లిచేసుకున్నారు. దీనిపై ఇరు వర్గాల తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో యువతి పోలీస్‌స్టేషన్‌లో నానా హంగామాచేసి తనకు ఆ యువకుడే కావాలని ప్రాణం పోయినంత పనిచేయడంతో పోలీసులే స్వయంగా మహిళ పోలీసులను ఇచ్చి ఆస్పత్రికి తరలించారు.

ఎర్రబారుతున్న పంటలు

- ఎడతెగని వానలతో పత్తిలో రాలుతున్న పూత, పిందె
- పెరుగుతున్న కలుపు మొక్కలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- సలహాలు పాటించాలి: వ్యవసాయ శాస్త్రవేత్త విజయభాస్కర్



చింతనెక్కొండ దూపతండా దగ్గర పత్తిలో నిలిచిన నీరు



దిక్కుతోచని స్థితిలో రైతు



దుగ్గొండి మండలం తిమ్మంపేటలో మునిగిన వరి పొలం

వరంగల్ వ్యవసాయం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వరుస వర్షాలు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు ప్రధానంగా పత్తి పంటపై ప్రభావం చూపుతున్నాయి. పత్తి పంట ప్రస్తుతం పూత, పిందె దశలో ఉంది. ఈ దశలో వరుసగా వర్షాలు కురుస్తుండడంతో పూత, పిందె రాలిపోతోంది. నేలలో నీరు నిల్వ ఉండడం వల్ల మొక్కలు ఎర్రబారుతున్నాయి. దాదాపు అన్ని పంటల పరిస్థితి ఇలాగే ఉంది. దీంతో పంట దిగుబడి తగ్గడమే కాకుండా కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

ఈ ఖరీఫ్ సాగు చాలా ఖరీదైపోయింది. జూన్‌లో వర్షాలు కురిసినట్లే కురిసి ఆ తదుపరి కనిపించకుండా పోయాయి. కొన్ని పత్తి గింజలు మొలకెత్తగా మరి కొన్ని అలాగే ఉండిపోయాయి. దీంతో మళ్లీ రెండోసారి విత్తనాలు నాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఎరువుల కొరత ఏర్పడింది. ముఖ్యంగా యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు చేలల్లో కలుపు పెరిగింది. ఫలితంగా పెట్టుబడి ఖర్చు రెండింతలైంది.

అధికారుల సలహాలు పాటించాలి..

రైతులు ఇలాంటి సమయంలో నష్టపోకుండా ఉండాలంటే వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు తీసుకోవాలని టీఆర్‌వీకె వరంగల్ కో ఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త విజయభాస్కర్ సూచించారు. 'ప్రస్తుతం పత్తిపంట పూత, పిందె దశలో ఉన్నది. ఈ దశలో తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2 గ్రాముల కార్బనిడ్జం, మోన్కోజెబ్ కలిగిన శిలీంద్ర నాశినిని లీటరు నీటిలో కలిపి మొక్క మొదట్లో తడిచేటట్లు వారంలో రెండు మార్లు పిచికారి చేయాలి..' అని వివరించారు. మునిగిన పంటలో నీటిని తీసివేసిన తరువాత పంట కోలుకోవడానికి 19-19-19 లేదా యూరియా పది గ్రాములు కలుపుకుని వారంలో రెండు లేదా మూడు సార్లు పిచికారి చేయాలని, అదేవిధంగా ఎకరానికి 25 యూరియా, 15కిలోల పొటాష్ ఎరువులను పైపాటుగా 20 రోజుల నుంచి 40 రోజుల వయసులో మొక్కల మొదళ్లకు పది సెంటీమీటర్ల దూరంలో పాదులు తీసి ఎరువులు వేశాక మట్టితో కప్పాలని తెలిపారు.

'వరి పంటలో ముఖ్యంగా పాముపొడ తెగులు నివారణకు వాలిడామైసిన్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి వారానికి రెండుసార్లు పిచికారి చేయాలి. కాండం కుళ్లు ఆశించిన పంటలో హెక్సాకొనాజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి లేదా కార్బనిజం ఒక గ్రాము ఒక లీటరు నీటిలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ముంపునకు గురైన వరి పొలాల్లో సల్ఫేడ్ దుష్ప్రభావాలను ఆశించడానికి అనుకూలమైన పరిస్థితులు కనబడుతున్నాయి. వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలేలా మురుగునీటిని తీసివేయాలి. పొలంలో సన్న నెర్రెలు వచ్చే వరకు ఆరబెట్టి మళ్లీ నీరు పెట్టాలి. ఇక మొక్కజొన్నలో కాండం కుళ్లు తెగులు గమనించాం. దీని నివారణకు 35 శాతం క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పౌడర్‌ను ఎకరానికి 4 కిలోల చొప్పున పొలంలో సాళ్ల వెంబడి వేసుకోవాలి. ముడత తెగులు ఆశించిన మొక్కల్లో మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలి..' అని రైతులకు సూచించారు.

7న చంద్ర గ్రహణం

- ఆదివారం నాడు 3.36 గంటల పాటు ప్రభావం
- మధ్యాహ్నమే ఆలయాల బంద్



వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాదిలో ఈ నెల 7న అతి పెద్ద చంద్రగ్రహణం సంభవించనుంది. ఆదివారం రాత్రి 9.56 గంటలకు గ్రహణం ప్రారంభమై అర్ధరాత్రి 1.32 గంటలకు ముగుస్తుంది. దాదాపు 3.36 గంటల పాటు గ్రహణం కొనసాగుతుంది. దీన్ని అతి పెద్ద గ్రహణంగా పేర్కొంటున్నారు. ఇండియాతో పాటు మొత్తం దాదాపు 14 దేశాల్లో ఈ చంద్రగ్రహణం సంభవిస్తుందని పండితులు చెబుతున్నారు. భాద్రపద మాసంలో గ్రహణం అనేది గతంలో ఎప్పుడూ రాలేదని, దీనివల్ల ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశం ఉందని రాజరాజేశ్వరీదేవి దేవస్థానం ప్రధానార్చకుడు లక్ష్మణాచార్యులు తెలిపారు. ముఖ్యంగా కుంభ, మేష, వృశభ, మిథున రాశివారు కాస్త జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాలు మూసి వేయాలని, తిరిగి సోమవారం ఉదయం తెరిచి సంప్రోక్షణ చేసి పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8 గంటలకు భక్తుల దర్శనానికి ఏర్పాట్లు కొనసాగించాలని అన్నారు. ప్రజలు ఆదివారం రాత్రి 8గంటల వరకే భోజ నాలు చేయాలని, తర్వాత ఎలాంటి ఆహారం గాని, తాగునీరు గాని తీసుకోకూడదని, మళ్లీ గ్రహణం అనంతరమే ఏదైనా తీసుకోవాలని సూచించారు.

జపం చేసిన తీర్థం తీసుకోవాలి..

కుంభ, మేష, వృశభ, మిథున ఈ నాలుగు రాశుల వారికి గ్రహణ ప్రభావం ఉన్నందున గ్రహణం అనంతరం వీరు 1.25 కిలోల మినుములు, 1.25 కిలోల బియ్యాన్ని బ్రాహ్మణులకు దానంగా ఇవ్వాలని, లేదంటే వాటిని నానబెట్టి ఆవుకు ఆహారంగా పెట్టాలని లక్ష్మణాచార్యులు సూచించారు. సోమవారం దేవాలయంలో జపం చేసిన తీర్థాన్ని ఈ నాలుగు రాశుల వారికి ఇస్తామని, వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సగం.. సగం..

- ఒకే గదిలో జీపీ కార్యాలయం.. తరగతి గది నిర్వహణ
- శిథిలావస్థకు చేరిన భవనం
- ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా ఫలితం శూన్యం
- దశాబ్ద కాలంగా ఇబ్బందిపడుతున్న విద్యార్థులు
- చెట్ల కిందే కొనసాగుతున్న విద్యాబోధన



గ్రామపంచాయతీ భవనం.. పాఠశాల,



సగం తరగతి గదలోనే బోధిస్తున్న ఉపాధ్యాయులు



తరగతి గది స్లాబ్ బిచ్చులు ఊడిన దృశ్యం

ఆత్మకూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అసలే శిథిలావస్థకు చేరుకున్న భవనం.. ఉన్నది ఒకటే గది.. అందులోనే జీపీ కార్యకలాపాలతో పాటు తరగతి గది నిర్వహణ.. బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న విద్యార్థులు, సిబ్బంది.. ఇది ఆత్మకూరు మండలం లింగమడుపల్లి గ్రామంలో నెలకొన్న దుస్థితి. ఫలితంగా అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇటు జీపీ సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. విద్య కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని పాలకులు చెబుతున్నా ఆచరణలో మాత్రం ఆ అభివృద్ధి కనిపించడం లేదనడానికి ఇదే నిదర్శనం. ఓ వైపు గది స్లాబ్ బిచ్చులు ఊడి పడుతుండడంతో ఉపాధ్యాయులు విద్యార్థులను చెట్ల కింద కూర్చోబెట్టి బోధిస్తున్నారు. దీంతో వర్షం కురుసినా... ఎండ తీవ్రంగా ఉన్నా పాఠశాలకు సెలవు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో పలువురు కలెక్టర్లు ఈ పాఠశాలను సందర్శించి అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం వెంటనే నిధులు కేటాయిస్తామని భరోసా ఇవ్వడం తప్ప ఇంతవరకు ఆచరణలో పెట్టలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. దశాబ్ద కాలం గడిచినా ఈ పాఠశాల దుస్థితి మారడం లేదు. ఉన్న ఒక్క గదిలోనే గ్రామపంచాతీ పరికరాలు, పాఠశాలకు సంబంధించిన సామగ్రి ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పిల్లల చదువు సరిగా కొనసాగడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



చెట్ల కిందనే బోధిస్తున్న ఉపాధ్యాయులు

శంకుస్థాపన చేసినా ఫలితం శూన్యం..

పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్‌రెడ్డి గెలిచిన వెంటనే గ్రామ పంచాయతీ భవనానికి ఆగమేఘాల మీద శంకుస్థాపన చేశారు. కాని పనులు మొదలు పెట్టక ముందే నిధులు కాస్త ల్యాప్స్ అయ్యాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు ఆడియాశలయ్యాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సైతం ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో రాకుండా పోయాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పిల్లల భవిష్యత్ కోసం నిధులు కేటాయించాలని, వెంటనే తరగతి గదులను నిర్మాణం ప్రారంభించాలని కోరుతున్నారు.

కవిత వెంట నడిచేదెవరు!?

(5వ పేజీ తరువాయి)

ఎవరనేది చర్చనీయాంశంగా మారింది. ఓరుగల్లు నుంచి జాగృతి కార్యక్రమాలను పర్యవేక్షించే దాస్యం విజయ్‌భాస్కర్.. కవిత వెంట నడిచేందుకు సుముఖంగా లేనట్లుగా సమాచారం. ఇటీవలకాలంలో కవిత నిర్వహించిన చాలా కార్యక్రమాలకు విజయ్‌భాస్కర్ దూరంగానే ఉంటున్నారు. హైదరాబాద్‌లో కవిత ప్రెస్‌మీట్‌కు ఆయన హాజరుకాలేదు. అలాగే ఆయన సోదరుడు వినయ్‌భాస్కర్ బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఉండటంతోపాటు కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విజయ్ భాస్కర్ గులాబీ గూటిలోనే కొనసాగనున్నారని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

ఇక భూపాలపల్లి జిల్లా నుంచి మాడ హరీష్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా నుంచి ఎన్.శ్రీకాంత్‌గౌడ్, జాగృతి మహిళ రాష్ట్ర కన్వీనర్ మాధవీలత, ములుగు జిల్లా నుంచి రాము, వరంగల్ జిల్లా నుంచి యార బాలకృష్ణ, హనుమకొండ జిల్లా నుంచి పర్లపల్లి శ్రీశైలం, జనగామ జిల్లా నుంచి మురళి తదితరులు జాగృతికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే వీరిలో చాలామందికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న విజయ్‌భాస్కర్.. బీఆర్ఎస్‌లో కొనసాగడానికి మొగ్గు చూపటంతో మిగతా వారి పరిస్థితి ఏమిటనేది చర్చనీయాంశంగా మారింది. భూపాలపల్లికి చెందిన మాడ హరీష్‌రెడ్డి తాను జాగృతిలోనే కొనసాగుతానని సోషల్ మీడియాలో ప్రకటించుకున్నారు. మిగతా నేతలు కవిత ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని వేచి చూస్తున్నారని సమాచారం.

కవిత సొంత పార్టీ పెడుతుందా? లేక ఇతర పార్టీలో చేరుతుందా? అనే ఉత్కంఠ జాగృతి కార్యకర్తల్లో ఉంది. సొంత పార్టీ పెడితే ఏం చేయాలి..? వేరే పార్టీలో చేరితే ఏం చేయాలనేది కవిత తీసుకునే నిర్ణయంపై తాము అడుగులు వేస్తామని కవిత జాగృతి నేతలు పేర్కొంటున్నారు. గతంలో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ మాజీ ఎంపీ కవితలు ఎమ్మెల్సీ కవిత వెంట అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే కవిత బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలపై మంగళవారం హైదరాబాద్‌లో సత్యవతిరాథోడ్ కౌంటర్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ కీలక మహిళ నేతలు ఎవరూ కూడా కవిత వెంట వెళ్లే అవకాశం లేదని గులాబీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల్లో ఎవరికీ కవితతో పెద్దగా సత్సంబంధాలు లేవు. పార్టీలో చెప్పుకో తగిన నేతలు కూడా కవితతో టచ్‌లో ఉన్నట్లుగా సమాచారం కూడా లేదు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్సీ కవిత వెంట నడిచేవారు పెద్దగా ఎవరూ లేరనే చర్చ జరుగుతోంది. అలాగే కవిత సింగరేణిలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కు గౌవర అధ్యక్షురాలిగా కొనసాగారు. ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా కవితను గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తొలగించి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అప్పగించారు. అయితే దీంతో కవిత వర్గం వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కవిత సింగరేణిలో హెచ్ఎంఎస్‌కు గౌరవ అధ్యక్షురాలిగా నియామకం అయ్యారు. అయితే కవితతో పాటు టీబీజీకేఎస్ నుంచి పెద్దగా హెచ్ఎంఎస్‌లోకి కేడర్ వెళ్లలేదని టీబీజీకేఎస్ నేతలు పేర్కొంటున్నారు. మొత్తంగా కల్వకుంట్ల కవితతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బీఆర్ఎస్ నేతలు, అనుబంధ సంఘాల నేతలు బయటకు వెళ్లే అవకాశాలు లేవనే చర్చ జరుగుతోంది.

పోలీసులను చూసి.. గంజాయిని దాచి..

- వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు
- స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 3.81 కోట్లు



పాఖాల సమీప అడవుల్లో లభ్యమైన గంజాయి బ్యాగ్‌లు

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అడవిలోని గుట్టపై గంజాయి నిల్వ చేసి.. అదును చూసి సరుకును తరలించడానికి ప్రయత్నిస్తుండగా పక్కా సమాచారంతో కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీం, ఖానాపురం పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. ఈ క్రమంలోరూ. 3.81 కోట్ల విలువ చేసే 763 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆపై నలుగురి అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషన్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అందాల పాండురెడ్డి, ఒడిస్సా రాష్ట్రం మల్కానగిరి జిల్లాకు చెందిన గుల్లారి మునిరాజ్, కొప్పు కోటయ్య, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలానికి చెందిన భూక్య సాయికుమార్‌లు వ్యవసాయం, కూలీ పనిచేసేవారు. తద్వారా వచ్చే డబ్బులు కుటుంబపోషణకు సరిపోకపోవడంతో డబ్బులు ఎక్కువగా సంపాదించే మార్గాన్ని ఎంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో గంజాయి విక్రయించే గిల్లమడుగుకు చెందిన మజ్జి కృష్ణ, రమేశ్ పరిచయమయ్యారు. వాహనంలో గంజాయి లోడ్‌చేస్తే పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తామని చెప్పడంతో కోటయ్య, పాండురెడ్డి, మునిరాజ్‌లు ఒప్పుకొని గంజాయి లోడ్‌చేసే వారు. లోడ్ చేసినందుకు ఒక్కొక్కరికి రూ.10,000 ఇచ్చేవారు. ఈ క్రమంలోనే గుర్రాల గ్రామానికి చెందిన రమేశ్ అక్కడే పండించే గంజాయిని కొనుగోలు చేసి కూలీల ద్వారా కలిమెల ప్రాంతం నుంచి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని మెయిన్ రోడ్డుకు తరలించేవారు.

ఈ క్రమంలో ఆగస్టు 28న రమేశ్ అనే వ్యక్తి గంజాయి లోడ్ చేసేది ఉందని పాండు, మునిరాజ్, కోటయ్యలను పిలిచి గంజాయిని సూర్యాపేటలోని సాయికుమార్‌కు అప్పగించాలని చెప్పాడు. నెంబర్ ప్లేటులేని ట్రాలీ ఆటోలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, ఇల్లందు, మహబూబాబాద్ జిల్లా గంగారం మీదుగా వరంగల్ వైపు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పాఖాల సమీపంలో పోలీసులు వాహనా లు తనిఖీలు చేస్తుండగా గమనించారు. వెంటనే 5 కిలోమీటర్ల వెనుకకు వచ్చి అడవిలోని ఓ గుట్టపై గంజాయి దాచి దానిపై కవర్ కప్పి వచ్చిన ట్రాలీ లోనే వెనక్కి వెళ్లారు. ఆపై ఈ నెల 1న గంజాయి తీసుకువెళ్లేందుకు సాయికుమార్ వస్తున్నాడని సమాచారం ఇవ్వడంతో గంజాయి దాచిన ప్రాంతాన్ని చూపించేందుకు మునిరాజ్, కోటయ్య, అందాల పాండురెడ్డి పల్సర్ బైకుపై గుట్ట వద్దకు వచ్చారు. రోడ్డుపై సిద్ధం చేసుకున్న సాయికుమార్‌కు చెందిన ట్రాలీలో గుట్టపై ఉన్న గంజాయి బ్యాగ్‌లను లోడ్ చేసేందుకు సిద్ధపడుతుండగా పక్కా సమాచారంతో ఖానాపురం, కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీమ్ పోలీసులు దాడి చేశారు. గుట్టపై నుంచి 23 ఎండు గంజాయి బ్యాగులను స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ సన్‌ప్రీత్‌సింగ్ అభినందించారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏసీపీలు జితేందర్, రవీందర్‌రెడ్డి, డ్రగ్ కంట్రోల్ టీం అధికారులు సతీష్‌కుమార్, శివకేశవులు, ఆర్ఎస్సైలు పూర్ణచందర్, మనోజ్, నాగరాజు, ఖానాపురం ఎస్సై రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

అలా వచ్చి.. ఇలా..

విధి నిర్వహణలో కార్డియాలజీ డాక్టర్ నిర్లక్ష్యం

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాకతీయ మెడికల్ కళాశాల అనుబంధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని కార్డియాలజీ విభాగంలో ఓ వైద్యురాలి నిర్లక్ష్యం రోగులకు శాపంగా మారింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండాల్సిన వైద్యురాలు.. కేవలం గంట మాత్రమే విధుల్లో ఉండి వెళ్లడాన్ని మంగళవారం వీడియోలో బంధించారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

కార్డియాలజీ రెగ్యులర్ వైద్యురాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోగులకు సేవలు అందించాల్సి ఉండగా, కొన్ని నెలలుగా అందుబాటులో ఉండటం లేదని తెలుస్తోంది. ఎంజీఎంలో కార్డియాలజీ రోగులు ఎమర్జెన్సీకి వస్తే అక్కడ కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. కొద్ది రోజులుగా రోగులను ప్రయివేట్ ఆస్పత్రికి తరలిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ పనిచేసే టెక్నీషియన్లు సదరు వైద్యురాలికి సహకరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా డీఎంఈ, ఎంజీఎం సూపరింటెండెంట్, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

6న ఆలిండియా సర్వీసెస్ టోర్నమెంట్‌కు ఎంపికలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ ఆదేశానుసారం ఆలిండియా సర్వీసెస్ టోర్నమెంట్ ఎంపికలు ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బైరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, యోగ, ఖోఖో క్రీడాంశాలలో పోటీలు 9, 10 తేదీల్లో హైద్రాబాద్‌లోని వివిధ స్టేడియంలలో నిర్వహించబడతాయన్నారు.

నేడు మల్లన్నగండి కుడి కాల్వ ప్రారంభం



కడియం ప్రారంభించనున్న కాల్వ

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తాటికొండ, జిట్టెగూడెం గ్రామాల పరిధిలోని మల్లన్నగండి రిజర్వాయర్ నుంచి రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి వరకు నిర్మించిన మల్లన్నగండి కుడి కాల్వను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించనున్నారు. రూ.29కోట్ల నిధులతో 13.8 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన కుడికాలువ ద్వారా జలాలను కడియం విడుదల చేయనున్నారు. రెండు మండలాల పరిధిలోని 14 గ్రామాలకు సాగునీరు అందే లక్ష్యంతో కాల్వను నిర్మించారు.





జఫర్‌గడ్ సొసైటీ వద్ద యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు, జఫర్‌గడ్‌లో రహదారిపై రైతు సంఘాలు, రైతుల రాస్తారోకో

యూరియా తిప్పలు

● జఫర్‌గడ్‌లో సొమ్మసిల్లిన గిరిజన మహిళా రైతు ● స్టేషన్‌ఘన్‌పూర్‌లో రోడ్డెక్కిన రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని శివునిపల్లి హాకా రైతు సేవా కేంద్రంకు మంగళవారం యూరియా వస్తుందనే సమాచారంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు ఉదయం వరకే వందలాది మంది చేరుకున్నారు. కేవలం 222యూరియా బస్తాలు రావడంతో క్యూలైన్లో ముందు నిలబడిన రైతులకు వచ్చాయి. మిగితా వారంతా ఉసూరుమంటూ వెనుదిరిగారు. సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అరగంటపాటు ధర్నా నిర్వహించగా ట్రాఫిక్ జాం అయింది. సీఐ జి.వేణు, ఏవో చంద్రన్‌కుమార్‌లు అక్కడికి చేరుకొని బుధవారం మండల కేంద్రానికి యూరియా పెద్ద ఎత్తున వస్తుందని ప్రతీ రైతుకు అందించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. కార్యక్రమంలో రైతులు జూలురి మహేష్, కత్తుల మహేందర్, యాదగిరి, కుమార్, పరశురాములు, యాకయ్య, రవి, కత్తుల కొమురయ్య పాల్గొన్నారు.

● జఫర్‌గడ్(ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం రెండో రోజు కూడా ఆయా గ్రామాల రైతులు సొసైటీ కార్యాలయం వద్ద నిరీక్షించారు. యూరియా బస్తాలు వస్తాయన్న ఆశతో మంగళవారం ఉదయం 6గంటల నుంచే జఫర్‌గడ్ సొసైటీ కార్యాలయం వద్ద బారులు తీరారు. కార్యాలయం ముందు నిలిచిన వర్షపు నీటిలోనే మధ్యాహ్నం వరకు వేచి ఉన్నారు. ఓబుళాపూర్ శివారు తండాకు చెందిన గిరిజన మహిళా రైతు రంగమ్మ సొమ్మసిల్లి పడిపోగా, తోటి మహిళలు సపర్యలు చేయడంతో కోలుకుంది.

సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన

యూరియా కొరతపై పాలక ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సీపీఎం అనుబంధ తెలంగాణ రైతు సంఘం, సీపీఐ మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో రైతులు మంగళవారం జఫర్‌గడ్‌లో రాస్తారోకో నిర్వహించారు. రైతు సంఘం, సీపీఐ జిల్లా, మండల ప్రతినిధులు సొసైటీ ఎదుట జఫర్‌గడ్ - వర్ధన్నపేట ప్రధాన రహదారిపై బైఠాయించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ మాట్లాడుతూ యూరియా కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, ఎండి.యాకూబ్‌పాషా, కాట సుధాకర్, రాజు, ప్రభాకర్, నాగయ్య, సింహాద్రి, వడ్లకొండ సుధాకర్, బాషా, అంకూస్, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

టోకెన్‌లు ఇచ్చి మోసం చేశారు..

స్టేషన్‌ఘన్‌పూర్(ఆంధ్రజ్యోతి):యూరియా అందిస్తామని అధికారులు టోకెన్‌లు ఇచ్చి తమను మోసం చేశారని మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రం వద్ద టోకెన్‌లతో వచ్చిన రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. సోమవారం ఉదయం పీఏసీఎస్ కేంద్రం వద్దకు వచ్చి గంటల తరబడి లైన్లలో నిలబడిన పడిగాపులు కాయాల్సి వచ్చిందన్నారు. సెంటర్‌లో కేవలం 330బస్తాల యూరియానే ఉందని మిగితా 400మంది రైతులకు మంగళవారం యూరియాను అందిస్తామని చెప్పి సీఐ జీ. వేణు, మండల వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్‌లు టోకెన్‌లు ఇవ్వడంతో గ్రామాలకు వెళ్లామని తెలిపారు. ఈరోజు కేంద్రం వద్దకు వచ్చే సరికి తాళం వేసి ఉందని మండిపడ్డారు. సాయంత్రం వరకు సెంటర్ వద్దనే వేచిచూసి చేసేది ఏమీలేక వెనుదిరిగారు.



పీఏసీఎస్ కేంద్రం వద్ద టోకెన్‌లు చూపుతున్న రైతులు

రైతులందరికీ ఇవ్వాలి: ఎర్రబెల్లి



కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న దయాకర్

పాలకుర్తి(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దేవరుప్పుల మండలంలోని ఓ కార్యక్రమంలో పాల్గొని మంగళవారం పాలకుర్తి మీదుగా రాయపర్తి మండలానికి వెళ్తుండగా మండల కేంద్రంలోని ఎఫ్ఎస్‌సీఎస్ వద్ద రైతులు యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడగా వారి వద్దకు వెళ్లిన దయాకర్‌రావు రైతులను యూరియా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు కలెక్టర్ రిజ్వాన్‌బాషాతో ఫోనులో మాట్లాడారు. రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు పసునూరి నవీన్, జరుపుల బాలూనాయక్, పుస్కూరి శ్రీనివాసరావు, ఎల్లయ్య ఉన్నారు.



హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది

వేంకన్న హుండీ ఆదాయం రూ.10.67లక్షలు

చిలుపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చిలుపూర్ గుట్ట బుగులు వేంకన్న ఆలయ హుండీ ఆదాయం రూ.10.67లక్షలు సమకూరిందని దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో హుండీల లెక్కింపు చేపట్టారు. కార్యక్రమానికి పరిశీలకుడిగా దేవాదాయ శాఖ ఈవో చిందం వంశీతోపాటు, ధర్మకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు, లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ, కేవలం 5నెలల వ్యవధిలోనే హుండీల ద్వారా అత్యధిత ఆదాయం సమకూరడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు గోలి రాజశేఖర్, రత్నాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, రమేష్, వాసవీ వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

భూ సర్వేపై అవగాహన

చిలుపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శిక్షణలో ఉన్న ల్యాండ్ సర్వేయర్లు భూ సర్వేపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) మన్యంకొండ సూచించారు. మంగళవారం వెంటేశ్వర్లపల్లిలో క్షేత్రస్థాయి శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో డీఐ రాజు, మండల సర్వేయర్ శ్రీనివాస్ నాయక్, ట్రైనీ లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఊరడి సతీష్, రితీష్, పాలు సతీష్ పాల్గొన్నారు.

వైద్యరంగానికి సర్కార్ పెద్దపీట

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి రాజనర్సింహ



మానుకోటలో మాట్లాడుతున్న మంత్రి రాజనర్సింహ

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు సర్కార్ ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రూ.186కోట్లతో నిర్మించిన వైద్యకళాశాల బాలుర, బాలికల హాస్టళ్లు, 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ భవనాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మహబూబాబాద్‌లో త్వరలోనే 310 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వైద్యశాఖలో 8వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు రాజనర్సింహ తెలిపారు. వైద్య కళాశాలలో మెరుగైన విద్యనందించేందుకు ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతోపాటు పేదలకు వైద్య సేవలందించేందుకు ఖాళీలుభర్తీ చేశామన్నారు.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా చూసుకుంటూ.. ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. మెరుగైన వైద్యం కావాలంటే డాక్టర్లు కావాలి, వారిని తీర్చి దిద్దాలంటే వైద్య కళాశాలలో మెరుగైన విద్యఅందాలని, అందుకోసం వైద్య కళాశాలలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. యూరియాను పెద్ద సమస్యగా చిత్రీకరిస్తున్నారని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అందరికి యూరియా అందుతుందన్నారు.

అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణలో గత పాలకుల నిర్లక్ష్యంతో వైద్య విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అరకొర వసతుల నడుమ వైద్య కళాశాలను ఏర్పాటు చేసి, చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మానుకోట జిల్లా హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతుందన్నారు. అనంతరం నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జాటోతు రాంచందర్ నాయక్, మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవాదులకు ప్రభుత్వం ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న అయిలయ్య

జఫర్‌గడ్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వమే దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యమిస్తోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల అయిలయ్య అన్నారు. మంగళవారం జఫర్‌గడ్‌లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3 పనులు పూర్తి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.1015 కోట్ల నిధులను మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శ్రీహరి శ్రద్ధ వహించి రైతుల పంటలకు సాగునీరు అందించే లక్ష్యంగా సీఎం, సంబంధిత మంత్రులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ టి.కరుణాకర్‌రావు, జిల్లా, మండల నాయకులు అన్నెబోయిన భిక్షపతి, గుజ్జరి రాజు, కుల్ల మోహన్‌రావు, బానోత్ రాజేశ్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, కృష్ణమూర్తి, అశోక్, సతీష్, ఎం.ప్రభాకర్, సోమనారాయణ, మొగిలి, సురేశ్, సారంగం, రాజేందర్, కుల్ల రాజు, అనిల్ పాల్గొన్నారు.



ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్, అఖిల పక్ష నాయకులు

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

జనగామ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనగామ కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను మంగళవారం అదనపు కలెక్టర్ బెన్‌షలోమ్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించారు. ఈవీఎం గోదాంలోని భద్రతా పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని నియంత్రణ సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు బి.భాస్కర్ రెడ్డి, రావెల రవి, విజయ భాస్కర్, అజయ్, చంద్రశేఖర్, ఆర్డీవో గోపిరాం, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ముట్టుకుంటే అగ్నిగుండమే!

(5వ పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో అబద్ధాలు, అసత్యాలు చెప్పారని మండిపడ్డారు. ప్రాజెక్టు మొత్తంగా మూడు బ్యారేజీ, 16 రిజర్వాయర్లు, వందల కిలోమీటర్ల కాలువలు ఉన్నాయని, అవి అన్నీ బాగానే ఉన్నాయని తెలిపారు. బ్యారేజీలో మూడు పిల్లర్లు కుంగిపోతే రిపేర్లు చేయకుండా కేసీఆర్, హరీశ్‌రావును బద్నాం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లను ఏపీకి తరలించుకుపోయే కుట్రలో భాగంగా చంద్రబాబు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వింటున్నాడని విమర్శించారు. ఎన్డీయే కూటమికి సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలు జేబు సంస్థలుగా మారాయంటూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ చెబుతుంటారని, అలాంటి జేబు సంస్థ అయిన సీబీఐను తెలంగాణలోకి ఎందుకు అనుమతిస్తున్నారని నిలదీశారు. మోదీ, చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రలో భాగంగానే ఇదంతా చేస్తున్నారన్నారు. ఈ ముగ్గురు కుట్రను తిప్పి కొట్టి కేసీఆర్‌ను కాపాడుకోవాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కుట్రలకు బలి కావడానికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోలేదని స్పష్టం చేశారు. కచ్చితంగా మూడేళ్లలో తామే అధికారంలోకి వస్తామన్నారు. దేశంలోనే పెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వరాన్ని నిష్ఫలం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. సమావేశంలో జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పల్లా'కు ఘన స్వాగతం

తుంటి శస్త్రచికిత్స నుంచి కోలుకొని మొదటి సారి జనగామకు వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. జనగామ మండలం పసరమడ్ల, వడ్లకొండ క్రాస్‌రోడ్డు వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్‌షో ద్వారా హైదరాబాద్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌కు పల్లా చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. కాగా.. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోని బాత్‌రూమ్‌లో జూన్ 10న పల్లా జారిపడ్డ విషయం తెలిసిందే.



పాలకుర్తిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

పాలకుర్తి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని విచారణ కోసం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. గంట పాటు పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. దీంతో వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ విచారణ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పుస్కూరి శ్రీనివాసరావు, మాచెర్ల ఎల్లయ్య, పాపారావు, పోశల వెంకన్న, మాంకాళి శ్రీనివాస్, రాంరెడ్డి, సోంరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల ర్యాలీ

జనగామ కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ 69వ వారోత్సవాలను పురస్కరించుకొని ఎల్ఐసీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం జనగామలోని ఎల్ఐసీ బ్రాంచి నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా 1956 నుంచి ఇప్పటి వరకు ఎల్ఐసీ సాధించిన విజయాలు, దేశ అభివృద్ధి కోసం ఎల్ఐసీ కేటాయించిన నిధులు, పాలసీల ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో సీనియర్ బ్రాంచి మేనేజర్ గుగులోతు హరిలాల్, అధికారులు గట్టు అమర్‌నాథ్, లాల్‌సింగ్, ప్రణయ్‌కుమార్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు నివాళి



కంచనపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కంచనపల్లిలో మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పర్శ సిద్దేశ్‌పాల్గొన్నారు.

● బచ్చన్నపేట(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు జంగిటి విద్యానాథ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఎండీ మసూద్, మాసపేట రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● పాలకుర్తి(ఆంధ్రజ్యోతి) : వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని తీగారంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పోగు శ్రీనివాస్, ఐలేష్ యాదవ్‌ఉన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్(ఆంధ్రజ్యోతి): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కె.నతీష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.శ్రీనివాస్, షేక్ జానీ, రాజు, అరుణ్, సురేందర్, చట్ల రామ్ కన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నారు..

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్రలను తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం సాయుధ తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్‌లో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. 17న జనగామలో నిర్వహించే సాయుధ రైతాంగ పోరాట అమర వీరుల భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్, నాయకులు కె.యాకయ్య, కె.రాజు, టి.ఐలయ్య, నర్సింహులు, ఎస్.రాజు, భాస్కర్, మహేందర్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

చిలుపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ మాత్రునాయక్ స్పష్టం చేశారు. మంగళవారం శ్రీపతిపల్లి, లింగంపల్లి, మల్కాపూర్ తదితర గ్రామాల్లో అధికారులతో కలిసి నిర్మాణాలను పరిశీలించారు. బిల్లుల చెల్లింపు విషయాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మాత్రునాయక్ మాట్లాడుతూ మొత్తం 367ఇళ్లు మంజూరు కాగా, 306 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో డీఈ చంద్రశేఖర్, ఎంపీడీవో శంకర్, ఎంపీవో శ్రీపాద మధుసూదన్, ఏఈ రవిందర్, పంచాయతీ కార్యదర్శి అశ్విని, రంగు రమేష్, నరేష్, మోతె మహేశ్, సత్యనారాయణ, రాజు, ఉపేందర్, ఆసరి రాజయ్య, వనేశ్ పాల్గొన్నారు.

రైతులకు బాసటగా బీఆర్ఎస్

రఘునాథపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో యూరియా కొరతతో తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులకు మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బాసటగా నిలిచారు. ఈ మేరకు తహసీల్దార్ ఫణికిషోర్‌కు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, దుబ్బాక హరీష్, పెండ్లి సత్తిరెడ్డి, ఎడ్ల బాలరాజు, సంజీవ రెడ్డి, బాల్నే పరశురాములు, మహేందర్, రోహిత్, ముసిపట్ల రాజు పాల్గొన్నారు.



సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

డామరేశానంద గురూజీ జయంతి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మూడున్నర దశాబ్దాల క్రితం జనగామలో సాయిబాబా దేవాలయం స్థాపించి అనేక మంది శిష్యులకు భక్తిమార్గం చూపిన డామరేశానంద (పాలకుర్తి లక్ష్మీనృసింహశర్మ) గురూజీ శత జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. జనగామలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో కార్యకర్తలతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కొడకండ్ల, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): లక్ష్మక్కపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమక్షంలో చేరగా ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మండల నాయకులు సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్, నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి బచ్చన్నపేట విద్యార్థులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనగామలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవంలో బచ్చన్నపేట వాణీ స్కూల్ విద్యార్థులు సిరుముల్లా, సాత్విక, సానిక, దీప్తి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. థియేటర్ గ్రూప్‌లోని షార్ట్‌ప్లే వి భాగంలో మంచి ప్రతిభ కనబర్చటంతో ఈ ఎంపిక జరిగింది. అక్కడ మంచి ప్రతిభ చూపాలని కరస్పాండెంట్ భాస్కరుని సుమలత పృధ్వీరాజ్ ఆకాంక్షించారు.

ప్రభుత్వానికి చెరువులు నింపే సోయి లేదు: పల్లా



బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గోదావరిలో పుష్కలంగా నీళ్లున్నా..ఎత్తి పోసేందుకు మోటార్లున్నా చెరువులు నింపే సోయి ప్రభుత్వానికి లేదని, దీంతో చెరువులు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాలు విరిగిన అనంతరం రెండున్నర నెలలుగా కోలుకుని మొదటిసారి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా మంగళవారం పోచన్నపేట బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఉద్యమ సమయంలో ఈ ప్రాంత గోస చూసిన కేసీఆర్ ఎక్కడికి వెళ్లిన బచ్చన్నపేట పరిస్థితి చెప్పి బాధపడేవారన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా మాజీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్యగౌడ్, చిట్ల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

● నర్మెట(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి కోలుకొని తొలి సారిజనగామకు వచ్చిన సందర్భంగా నర్మెట మండల బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికేందుకు వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, ప్రజ్ఞాపురం అంజయ్య, కనకయ్య, పి.తిరుపతిరెడ్డి, బి.సుధాకర్, ముక్కెర మహేందర్, పి.బాలకృష్ణ, కె.ఆంజనేయులు, ముక్కెర రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన 'చిట్ల'

లింగాలఘనపురం(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ప్రమాదం తర్వాత కోలుకొని జనగామకు రాగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిట్ల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలోని నాయకులు పల్లాకు మంగళవారం ఘనస్వాగతం పలికారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జున్నూతుల సుధీర్ రెడ్డి, బూడిది రాజు, కెమిడి యాదగిరి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జనగామ
Jangaon ACO - 9985425870,
Jangaon - 1 SR - 9963609296
St. Ghanpur - SR - 8247285199
ACM - 9985411664